‘ఓ ఫైవ్ వుంటే ఇస్తావా?’ అని అడిగే అప్పుల అప్పారావులు తారసపడుతుంటారు. జల్సా ఖర్చులకు అలవాటుపడ్డ వాళ్ల చేతిలో పైసలు ఆడకపోతే ఇలా ‘‘డప్పు’’ వాయింపుకు పూనుకుంటారు. ఏమయినా మధ్య తరగతి కుటుంబాలకి ఇలాటి అవసరాలు అప్పుడప్పుడు ఎదురయ్యే పరిస్థితులే.

# అప్పులోకాయణ్

జమ్మికోనేటిరావు




మరి ప్రభుత్వాలు అప్పు తీసుకోవడాలు, వాటిని మాఫీ చేయించుకోవడానికి చేసే ప్రయత్నాలు లేవా? ఎగ్గొట్టడాలు జరగడంలేదా? అవీ వున్నాయి. చరిత్ర పుటల్లో కూడా కనబడతాయి. మరి రాజులు, చక్రవర్తులు కూడా ఇలా అప్పులకు ఎగబడితే ఎలా? పైగా అప్పు ఇచ్చాక ఎంతకాలం ఇలా అప్పులు రాబట్టుకోవడానికి కాసుకుని కూర్చోవాలి.

ఈ యదార్థాలు చూడండి. న్యూ కాలేజీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ ఏకంగా ఎలిజబెత్ II రాణిగారినే మా అప్పు తీర్చండి అని కోరుతోంది. ఆ అప్పు ఈనాటిదికాదు. సరే ఆవిడ చేసినదీ కాదు. ఏకంగా అయిదు శతాబ్దాల వెనుక తీసుకున్న అప్పుట. ఇంతకీ విషయానికి వద్దాం. 1461 సంవత్సరంలో న్యూ కాలేజీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ ఆనాటి చక్రవర్తి ఎడ్వర్డ్ IVకు అప్పు ఇచ్చింది. దీనిని వడ్డీతోసహా కట్టమంటోంది కాలేజీ ఇప్పుడు. పైగా కాలదోష విషయం కాస్త పక్కనపెట్టి చూడండి అంటోంది. ఇంగ్లాండ్‌ను ప్రస్తుతం పరిపాలించే రాణిగారిగా మీదే ఆ బాధ్యత అంటున్నారు.

ఆ కాలేజీలో పురాతన పత్రాలు చూసేది కరోలిన్ డాల్టన్ అనే ఆమె. ఆమే ఈ పత్రాలు బయటకు తీసింది. ఆ విషయం కాలేజీ సబ్ వార్డెన్ డా. జోషువా సిల్వర్ చెవిలోకి ఊదింది. అతను వెంటనే రాణిగారి ఆంతరంగిక సిబ్బందికి చెందిన సర్ రాబర్ట్ పిల్లోస్‌కి రాసాడు. ఆర్యా! 1461లో ఎడ్వర్డ్ IV చక్రవర్తి 140 పౌండ్లు బాకీ వున్నాడు. దయచేసి ఆ బాకీ తీర్చండి అని రాసాడు. పైగా ఆనాటి అప్పు పైకం విలువ ఈనాటికి ఎంతకి చేరుతుందో మీకు తెలియందికాదు అని నొక్కి మరీ వక్కాణించారు. వడ్డీ ఊసు ఎత్తకుండానే వడ్డీ ఇవ్వాలని మాత్రం సూచనప్రాయంగా తెలిపాడు. ఏతావాతా దాని విలువ సుమారు 168 బిలియన్ పౌండ్లు అని తేల్చారు.

అయినా అంత షైలాక్‌లము కాములెండి. చివరిమాటగా ఒక నాలుగు లక్షల పౌండ్లతో సరిపెట్టుకొంటాం అన్నారు. బహుశా వారి కాలేజి అభివృద్ధి ఖర్చులకి బాగా పనికి వస్తుందని అనుకొని ఉంటారు.

ఇంతకీ ఎడ్వర్డు IV వీరి దగ్గిర నుంచి ఎందుకు తీసికొన్నాడో కదా పైగా తీసికొన్నా ఎందుకు తీర్చలేకపోయాడో కూడా అవగాహన కాలేదు. బహుశా కాలేజీలో విద్యార్థిగా చేరి ట్యూషన్ ఫీజు ఎగ్గొట్టి ఉండవచ్చు. తండ్రి ఇచ్చిన ఫీజు వేరే ఖర్చులు పెట్టినా పెట్టి ఉండవచ్చు. ఆనాటి చక్రవర్తి కొడుకు కదా అని కాలేజి అధికార్లు నిలదీసి ఉండకపోవచ్చు.

కాగా చక్రవర్తి గారు 1475లో నయినా తీర్చి వేసి ఉండవచ్చు. ఎందుకంటే ఆ సంవత్సరం ఫ్రాన్స్‌మీద యుద్ధం చేసి గెలిచి వారిదగ్గర నుంచి రుసుము ఎంతో వసూలు చేసాడు. బహుశా ఆ విజయోత్సాహంలో ఈచిన్న విషయం మరచి ఉంటాడు. ఇంతకీ అతని అప్పు మొదట 240 పౌండ్లుట. అందులో జమకట్టింది 100 పౌండ్లు. పోతే మిగిలిన అప్పు 140 పౌండ్లు అని తేలుస్తున్నారు పత్రాలన్నీ పరిశోధించి.

ఇకపోతే ఈ వివరాలు రాసిన 1461 నాటి ఆ పత్రం లాటిన్ భాషలో ఉందిట. కారణం ఆనాడు ఇంగ్లీషు భాష పచ్చి పల్లెటూరి భాష. పామరులు వాడే భాష. పండితులెవరూ దాని జోలికి పోయేవారు కాదు. లాటిన్ భాషలో రాసుకోడం మాట్లాడుకోడం విద్యావంతుల సొత్తు ఆనాడు.

# ప్రేమ కోసం పాట్లు



**యువతి తన రక్తంతో ఒక అరటి ఆకుపై విచిత్ర ఆకారం వేసి తన ప్రియుని పేరు, ఊరు, రూపం, రంగు వర్ణించి, 'నేను అతన్ని ప్రేమిస్తున్నా. అతను కనక నన్ను స్వీకరిస్తే నది ఒడ్డున నిన్ను పూజిస్తాం'' అని ఆకుని నది ఒడ్డున పాతేస్తుంది.**

అనాదికాలం నుంచి ప్రేమ, పొందుకోసం ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో రకరకాల పాట్లుతోపాటు మంత్ర తంత్రాలు, గారడీలు ప్రయోగించటం కూడావుంది. సమ్మోహన, వశీకరణ విద్యలు మనం జానపద కథల్లో చదువుతాం. మన దేశంలో అనేక ఆదివాస తెగల్లో విచిత్ర ప్రేమ పద్ధతులు అమల్లో ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో ఒక ఆదివాసి తెగవారు అమ్మాయి ప్రేమను పొందటం కోసం ప్రియుడు ఆమె ధరించే వస్త్రాన్ని దొంగిలించి కాల్చి బూడిదచేసి, కొండ ప్రాంతంలోని మట్టి, ఆ బూడిద నీటిలో కలిపి, ఎంచక్కా అమ్మాయి బొమ్మని చేసి ఎండబెట్టి సింధూరం (కుంకం) నిమ్మరసాన్ని పులిమి కారడవిలో విడిచిపెడ్తాడు. ఈ తంత్రంతో ఆ యువతి తనపై మరులుగొంటుందని, తనవెంట తోకాడిస్తూ వస్తుందని ఆ పిచ్చి ప్రియుడి వెర్రి నమ్మకం!

ఇక బంజారా ప్రియుడు తన ప్రేయసిని వశం చేసుకోటం కోసం భోజపత్రంపై కుంకం, లేక తన రక్తంతో ఆమె బొమ్మను గీసి, ఒక రాగిరేకులో పెట్టి, తన చేతికి తాయెత్తులా కట్టుకుంటాడు. కారకూ జాతి ప్రేమికుడు తన ప్రేమఫలం కోసం గుడికి వెళ్లి ప్రార్థించి ''ఆ అమ్మాయిని నాకు దక్కేలాచేస్తే నీకు నల్లకోడిని బలి ఇస్తా'' అని వాపోతాడు. బంజారా యువకుడు తన ప్రేయసి తలమీద వెంట్రుకలు మూడు పీకి, మూడు రాత్రులు తనవద్ద భద్రంగా దాచి, ఆ తర్వాత ఒక చెట్టుకి రంధ్రం చేసి దాంట్లో దాస్తాడు. ఆ చెట్టుతోపాటు తన ప్రేయసి వెంట్రుకలు కూడా పెరుగుతూ 21 రోజుల తర్వాత ప్రేయసి ''హా ప్రియా!'' అని పిచ్చిదానిలా తన దగ్గరికి పరుగెత్తుకొస్తుందని అతని నమ్మకం.

ఇక అబ్బాయిల కోసం పరితపించే ఆదివాసి అమ్మాయి ప్రయోగించే వశీకరణ తంత్రం ఎలా ఉంటుందో తెలుసా? యువతి తన రక్తంతో ఒక అరటి ఆకుపై విచిత్ర ఆకారం వేసి తన ప్రియుని పేరు, ఊరు, రూపం, రంగు వర్ణించి, ''నేను అతన్ని ప్రేమిస్తున్నా. అతను కనక నన్ను స్వీకరిస్తే నది ఒడ్డున నిన్ను పూజిస్తాం'' అని ఆకుని నది ఒడ్డున పాతేస్తుంది. అలాచేసిన 40 రోజుల తర్వాత తన ప్రియుడు పిచ్చివాడిలా తన దగ్గరికి పరుగెత్తుకొస్తాడని ఆమె నమ్మకం!

బెంగాలీ, టిబెట్, చైనా మంత్ర తంత్ర గారడీ గ్రంథాలు, ఇలాంటి ప్రేమ చిట్కా ఫార్ములాలు, వశీకరణ విద్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయిట.

హంగేరీలో ప్రేయసి స్మశానం నించి మట్టి తెచ్చి ఒక పొట్లాం కట్టి అబ్బాయి నామస్మరణ చేస్తూ తన దిండు కింద పెట్టుకుంటుంది. ప్రియుని మానసిక శాంతి భంగమై ''హా లైలా!'' అని గంతులేస్తూ వస్తాడని ఆమె నమ్మకం. యూరప్‌లో గుండె ఆకారంలో ఉండే ఒక మొక్కని (బాగా బజారులో అమ్ముతారటండోయ్!) తెచ్చి ప్రేయసి ఇంటిముందు పాతితే, 21 రోజులకల్లా ఆమె గెంతుకుంటూ తన వళ్లో వాలుతుందని నమ్ముతారు. విదేశాల్లో గుండె ఆకారంతో కేక్స్ అమ్ముతారు. ప్రియుడు కనక ఆ కేకని తన గర్ల్‌ఫ్రెండ్‌కి తినిపిస్తే ఆమె అతని కోసం తహతహలాడుతుందని కేకు చేసేవారు ఢంకా బజాయిస్తారు. హైతీద్వీపంలో ఒక ప్రత్యేక చెట్టు ఆకులపై తమ ప్రేమికుల పేరు వ్రాసి 40 రోజులదాకా సముద్రపు నీటిలో పడేస్తారు. ఉపవాసం ఉంటారు. అలాచేస్తే తమప్రేమ ఫలిస్తుందని వారి మూఢ నమ్మకం. ప్రేమఫలం ఏమోగానీ తిండి తినక కంకాళాలుగా మారటం ఖాయం! ఇక ప్రేమ దోమ బలాదూర్!

మనలో మనమాట. ఈ చిట్కాలన్ని మన సిన్మాల్లో, టీవీల్లో చూపారనుకోండి. ప్రేక్షకులు డంగైపోయి, ఆకలిదప్పులు మర్చిపోవటం ఖాయం. అయినా ప్రేమ కోసం ఈ పిచ్చిపాట్లు ఎందుకు చెప్పండి? మన కావ్యాల్లో శకుంతల లాంటి నాయికలు ఆకులపై ప్రేమలేఖలు ఇలానే వ్రాసి ఉంటారేమో?!

-అచ్యుతుని రాజ్యశ్రీ

ఆ ఎడ్వర్డు చక్రవర్తి చేసిన అప్పు ఈనాటి ఎలిజబత్ రాణిగారిని చుట్టుకొంది. ఆమె ఈ వ్యవహారం ఎలా పరిష్కరిస్తుందో కదా. ఎలాగూ 5 శతాబ్దాలు ఆగారు. మరో అయిదు శతాబ్దాలు ఆగండి. ఆ డబ్బుతో రెండు విశ్వవిద్యాలయాలే బ్రహ్మాండంగా ప్రారంభించుకోవచ్చు అని చెప్తారేమో. అప్పు చేయనూ రాదు. అప్పు తీసికోనూకూడదు అని షేక్స్‌పియర్ తన ''హామ్లట్'' నాటకంలో రాసాడు. పొలోనియస్ తన కుమారునికి ఈ సలహా ఇస్తాడు. కాని షేక్స్‌పియర్ ఇది రాసే నాటికి 200 సంవత్సరాల ముందే ఎడ్వర్డ్ అప్పు చేసేసాడు. లేకపోతే ఆ మహాకవి సలహా తీసికొని ఉండేవాడేమో.

షేక్స్‌పియర్, అప్పులు ఊసు వచ్చింది కాబట్టి మరో అప్పు ఉదంతం చూద్దాము. 1599లో స్ట్రాట్‌ఫర్డ్ అపాన్ ఎవాన్‌కు షేక్స్‌పియర్ తండ్రి మేయరుగా ఉండేవాడు. పక్కన ఉన్న మార్లబరో మేయరు ఇతని దగ్గర కేవలం 21 పౌండ్లు బాకీపడ్డాడు. ఇలా 400 సంవత్సరాలు గడిచినా 20 తరాలు దాటినా అప్పు చేసామనే బాధ ఈనాటి మేయరును పీడించింది. వెంటనే ఈ విషయాన్ని ఈనాటి స్ట్రాట్‌ఫర్డ్ అపాన్ ఎవాన్ మేయరుకు తెలియచేసాడు. పైగా ఆహ్వానించి ఆ అప్పును సభా పూర్వకంగా తీర్చివేసాడు. అయితే ముఖ్య విషయం వడ్డీ ఉంది కదా. కాని ఇవ్వలేమని వీరు, ఇవ్వనక్కరలేదని వారు అంగీకరించడంతో సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారం అయింది.

ఇకపోతే అందరూ అలా ఔదార్యం ప్రదర్శిస్తారా. ఈనాటి యూక్రయిన్ 270 సంవత్సరాల క్రితం ఒక బారెల్ నిండా బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో భద్రపరచారట. ఇప్పుడు ఆ బంగారాన్నివ్వండి అని పట్టుపడుతున్నారు. అది ఎక్కడ కనబడలేదని వీరు, ఏమయినా ఆ బంగారం ఎక్కడదాచారో చూడండి అని వారు పట్టుబడుతున్నారు. కనబడకపోతేమాత్రం పరిహారం 16వేల మిలియన్ పౌండ్లు కట్టితీరాల్సిందే అంటున్నారు.

ఇలా చూస్తే అప్పు తీసికొనేవారు, అప్పు ఇచ్చే వారు కాలదోషం పరిశీలిస్తున్నట్లు లేదు. ఏ కాలమయినా సకాలమే, సుకాలమే అంటూ వడ్డీ అంకెలు మాత్రం లెక్కలు కడుతున్నారు.

★